@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || శనివారం 17, ఫిబ్రవరి 2024 || పేజిలు: 04



## పోలీసుల ప్రవర్తనా తీరు
# మార్చుకోవాలి

- ఫిర్యాదుదారులను భయాందోళనకు గురిచేసేలా వ్యవహరించొద్దు
- ఓ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు
- వారి విధులేంటో తెలిసేలా అవగాహనా తరగతులు నిర్వహించాలని డీజీపీకి ఆదేశం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి16:

పోలీసులు తమ ప్రవర్తనాశైలిని మార్చుకోవాలని, ప్రజల కోసమే వారు పనిచేస్తున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హైకోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారిని భయాందోళనకు గురిచేసేలా వ్యవహరించవద్దని, వారు పోలీస్ స్టేషన్‌కు సరదాగా రారన్న విషయం తెలుసుకోవాలని స్పష్టం మిగతా 2లో..

## తెలంగాణ వ్యాప్తంగా



# కులగణన

## ప్రభుత్వ తీర్మాణానికి శాసనసభ ఏకగ్రీవ ఆమోదం

- స్వాగతించిన విపక్ష సభ్యుడు కడియం శ్రీహరి
- సమగ్ర చర్చ జరగాలని గంగుల డిమాండ్
- అసెంబ్లీ చర్చ తీరుపై అక్బరుద్దీన్ అసంతృప్తి

అసెంబ్లీలో తీర్మానం ప్రవేశ పెట్టిన మంత్రి పొన్నం..

మద్దతు తెలిపిన బీఆర్ఎస్..

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి16:

తెలంగాణ అసెంబ్లీలో బీసీ కులగణన తీర్మానాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ప్రవేశ పెట్టారు. దీనిపై మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం.. కుల గణన చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంటిని, కులాన్ని సర్వే చేసి.. ప్రజల ఆర్థిక స్థితి గతులు తెలుసుకుంటామన్నారు. సర్వేలో అన్ని వివరాలు పొందు పరుస్తామని.. సర్వరోగ నివారిణిలా సర్వే ఉంటుంద న్నారు. కాగా, కులగణనను తాము ఆహ్వానిస్తున్నట్లు బీఆర్ఎస్ నేత కడియం తెలిపారు.

'అసెంబ్లీలో బీసీ కులగణన తీర్మానం ప్రవేశపెట్టడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకం. దేశంలోని సంపద, రాజ్యాధికారం జనాభా దామాషా ప్రకారం దక్కాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందు కోసమే ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే కుల గణన చేస్తామని చెప్పాం. రాష్ట్రవ్యాప్తంగా కులగణనతో పాటు సోషల్, ఎకానమిక్, ఎడ్యుకేషన్, పొలిటికల్, ఎంఎలాయిమెంట్ అంశాలపై సర్వే చేస్తాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటిని, అన్ని కులాలు, మిగతా 2లో..



## ఎస్సీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం
# కట్టుబడి ఉంది

- దళిత బంధు కొనసాగిస్తాం
- అభయహస్తానికి రూ.1,000కోట్లు
- త్వరలో విధివిధానాలు రూపకల్పన: భట్టి



వివరాలు 02లో..

## ఏసీబీకి చిక్కిన మరో అవినీతి అధికారి

నేటి ఫోకస్ న్యూస్, నల్లగొండ-ఫిబ్రవరి16:

నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ రూ.3 లక్షలు లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఫిబ్రవరి 16న శుక్రవారం పట్టుకున్నారు. ఆరోపణలు మిగతా 2లో..

వివరాలు 03లో..


# బీజేపీతోనే అభివృద్ధి

- కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందే..
- ఈ రెండు అవినీతి, కుటుంబ పార్టీలే..
- ఈ రెండు పార్టీలు మజ్లిస్ పంచన చేరుతాయి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి16:

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం పక్కన పెట్టిన కాంగ్రెస్? పార్టీ ఢిల్లీకి సూట్? కేసులు మోస్తున్నదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ రాహుల్ గాంధీ కోసం కాంట్రాక్టర్లను, బిల్డర్లను, కంపెనీలను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తోందని ఆయన ఆరోపణలు చేశారు. అన్నారు. మొన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కర్నాటక నుంచి సూట్‌కేసులు వస్తే.. ఇప్పుడు తెలంగాణ నుంచి ఢిల్లీకి వెళున్నాయని విమర్శించారు. మిగతా 2లో..



## మార్చి 31న జెన్‌కో ఏఈ, కెమిస్ట్ రాత పరీక్ష

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి16:

తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్(జెన్‌కో)లో అసిస్టెంట్ ఇంజినీర్(ఏఈ), కెమిస్ట్ ఉద్యోగాల నియామకాలకు సంబంధించిన రాత పరీక్ష తేదీలు విడుదల మిగతా 2లో..

## పాలితులు
# పాలకువ్వాలి

- బలహీనవర్గాల్ని సామాజిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో నిలబెట్టాలన్నదే లక్ష్యం
- అసెంబ్లీలో సమగ్ర కులగణన చర్చలో సీఎం రేవంత్ రెడ్డి



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, ఫిబ్రవరి 16:

బీసీ సమగ్ర కులగణనలో విషయంలో తమ ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరంలేదని.. బలహీన వర్గాలను బలోపేతం చేయటమే తమ ఉద్దేశమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇంతకాలం మిగతా 2లో..

## తెలంగాణ కాంగ్రెస్‌లో భారీ చేరికలు

- కాంగ్రెస్‌లో చేరిన పట్నం, బొంతు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి16:

తెలంగాణ కాంగ్రెస్‌లో చేరికలు కొనసాగుతున్నాయి. మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఆయన భార్య సునీత కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ దంపతులు కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్ నాయకుడు, అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి సైతం హస్తం మిగతా 2లో..



## నేడు ప్రాజెక్టులపై



# శ్వేతపత్రం

- నీటిపారుదల రంగంపై మంత్రి ఉత్తమ్ ప్రజెంటేషన్ కూడా..
- కేసీఆర్‌పై మంత్రి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలతో అసెంబ్లీ సభలో గందరగోళం
- వెల్‌లోకి దూసుకెళ్లి నిరసన తెలిపిన బీఆర్ఎస్ సభ్యులు
- అసెంబ్లీ నేటి ఉదయం 10 గంటలకు వాయిదా

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి16:

రాష్ట్రంలో ప్రాజెక్టుల పరిస్థితిపై అసెంబ్లీ శ్వేతపత్రం విడుదల, నీటిపారుదల రంగంపై ప్రజెంటేషన్ శనివారానికి వాయిదా పడ్డాయి. వీటిపై శాసనసభలో శుక్రవారమే చర్చ జరగాల్సి ఉన్నా ఇతర అంశాలపై చర్చతో జాప్యమవడం, మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలు, బీఆర్ఎస్ సభ్యు ల నిరసనతో చాలా సేపు గందరగోళం నెలకొంది. నీటిపారుదల అంశం చాలా కీలకం కావడంతో.. ఎక్కువ మంది సభ్యులు చర్చలో పాల్గొనేందుకు వీలుగా వాయిదా వేయాలని అధికార పక్షం కోరడం.. దీనికి ఎంఐఎం, సీపీఐ మద్దతివ్వడంతో స్పీకర్ శ నివారం ఉదయం 10 గంటలకు వాయిదా వేశారు.

శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో శాసనసభలో కులగణనపై తీర్మానం ఆమోదం పొందాక స్పీకర్ మిగతా 2లో..

నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెలను.
ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU

## పోలీసుల ప్రవర్తనా తీరు మార్చుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

చేసింది. అవసరమైతే పోలీసుల విధులేంటో వారికి తెలిసేలా ఆన్‌లైన్ విధానంలోనైనా అవగాహన తరగతులు నిర్వహించాలని డీజీపీని ఆదేశించింది. ఈ విషయాన్ని డీజీపీకి తెలియజేయాలని అడిషనల్ అడ్వొకేట్ జనరల్‌కు సూచించింది. ఇప్పటికీ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పోలీసులు, న్యాయవాదులు, వైద్యుల వద్దకు ప్రజలు విధిలేకే వస్తారన్న విషయం గుర్తుంచుకుని మసలుకోవాలని చెప్పింది. తమ కేసు తీసుకోవడం లేదంటూ భవిష్యత్‌లో ఏ ఫిర్యాదుదారుడు కోర్టుకు రాకుండా చర్యలు చేపట్టాలని డీజీపీని ఆదేశించింది. తనపై వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై ఫిర్యాదు చేసినా కరీంనగర్ టూటౌన్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదంటూ ఓ మహిళ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి ధర్మాసనం శుక్రవారం మరోసారి విచారణ చేపట్టింది. గత విచారణ సందర్భంగా కరీంనగర్ టూటౌన్ ఎస్‌హెచ్ఓను వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించడంతో ఆయన హాజరయ్యారు. ఆ మహిళ ఫిర్యాదు మేరకు 14న ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఏఏజీ మహమ్మద్ ఇమ్రాన్‌ఖాన్ తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యానికి క్షమాపణ కోరారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. ఎస్‌హెచ్ఓ మాత్రం జాప్యంపై వివరణ ఇవ్వాల్సిందేనని తేల్చిచెప్పింది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓ మహిళ స్టేషన్‌లో ఉంటే ఎందుకు వచ్చారో కనుక్కోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని వ్యాఖ్యానించింది. స్టేషన్‌కు ఎవరూ సరదాగా రారన్న విషయాన్ని గ్రహించాలంది. ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా తప్పుడు ఫిర్యాదుగా నిర్ధారణకు రావద్దని స్పష్టం చేసింది. మనమంతా చట్టానికి బద్ధులమై పనిచేస్తున్నామని, అందరూ దానికి కట్టుబడి ఉండాల్సిందేనని నొక్కి చెప్పింది. ప్రజలకు సేవలు అందించేలా స్టేషన్లలో ఓ కేంద్రాన్ని ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలించాలని డీజీపీకి సూచించింది. ఎస్‌హెచ్ఓ వివరణ కోసం విచారణను వచ్చే నెల 4కు వాయిదా వేసింది. ఆలోగా ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యానికి కారణాలను తెలుపుతూ అఫిడవిట్ దాఖలు చేయాలని చెప్పింది.

## ఏసీబీకి చిక్కిన మరో అవినీతి అధికారి

(మొదటి పేజీ తరువాయి..)

ఎదుర్కొంటున్న అధికారి సూపరింటెండెంట్ డాక్టర్ లావుడ్య లచ్చు నల్గొండలోని తన నివాసంలో మెడికల్ డిస్ట్రిబ్యూటర్ రాపోలు వెంకన్న (ఫిర్యాదుదారు) నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతడిని అరెస్టు చేసి త్వరలో ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి 2 సంవత్సరాలుగా మెడిసిన్ సరఫరా చేస్తున్నట్లు వెంకన్న వెల్లడించారు. కొన్నాళ్లుగా సూపరింటెండెంట్ 10 శాతం కమీషన్ తీసుకుంటున్నారని, ఇటీవల ఎక్కువ కావాలని డిమాండ్ చేసినట్లు తెలిపాడు. నెలరోజుల క్రితం రూ.లక్ష లంచంగా ఇవ్వగా.. నాలుగు రోజుల క్రితం మరో రూ.3లక్షలు డిమాండ్ చేయడంతో ఆశ్రయించినట్లు వివరించాడు. ఈ వారం ప్రారంభంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట్ మండలానికి చెందిన తహశీల్దార్ రూ.10 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ పట్టుకుంది. రూ.10 లక్షలు లంచం తీసుకుంటూ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా శామీర్‌పేట తహశీల్దార్ తోడేటి సత్యనారాయణ అవినీతి శాఖ అధికారులకు పట్టుబడ్డాడు.

## మార్చి 31న జెన్‌కో ఏఈ, కెమిస్ట్ రాత పరీక్ష

(మొదటి పేజీ తరువాయి..)

య్యాయి. మార్చి 31వ తేదీన ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్ష జరగనుంది. హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో పరీక్ష నిర్వహించనున్నారు. మూడు షిఫ్టుల్లో పరీక్ష జరుగుతుంది. మొదటి షిఫ్ట్ ఉదయం 9.00 గంటల నుంచి 10.40 (మెకానికల్/ కెమిస్ట్) వరకు, రెండో షిఫ్ట్ మధ్యాహ్నం 1 గంట నుంచి 2.40 గంటల వరకు (ఎలక్ట్రికల్), మూడో షిఫ్ట్ సాయంత్రం 5 గంటల నుంచి 6.40 గంటల వరకు (సివిల్/ ఎలక్ట్రానిక్స్) జరుగుతుంది. కాగా ఈ నోటిఫికేషన్ కింద తెలంగాణ రాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థలో మొత్తం 339 అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టులు, 60 కెమిస్ట్ పోస్టులను ప్రత్యక్ష, రెగ్యులర్ నియామకాల పద్ధతిలో భర్తీకి సంస్థ యాజమాన్యం ప్రకటన జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఉన్న పాత విద్యుత్ కేంద్రాలతోపాటు రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ కేంద్రాల నిర్వహణకు అవసరమైన పోస్టులను భర్తీ చేస్తున్నట్టు సంస్థ తెలిపింది.దేశ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో స్పెషలిస్ట్ ఆఫీసర్స్ (సీఆర్‌పీ ఎస్‌పీఎల్-%శ×××%) ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఇటీవల మెయిన్స్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్ష ఫలితాలను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్(ఐబీపీఎస్) తాజాగా విడుదల చేసింది. పరీక్ష రాసిన అభ్యర్థులు రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేసి ర్యాంక్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కాగా జనవరి 28వ తేదీన దేశ వ్యాప్తంగా ఉన్న పలు పరీక్ష కేంద్రాల్లో మెయిన్స్ పరీక్ష జరిగింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 1402 ఐటీ ఆఫీసర్, అగ్రికల్చరల్ ఫీల్డ్ ఆఫీసర్, రాజ్‌భాష అధికారి, లా ఆఫీసర్, హెచ్ఆర్/ పర్సనల్ ఆఫీసర్, మార్కెటింగ్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ప్రిలిమినరీ, మెయిన్ రాత పరీక్షలు, ఇంటర్వ్యూ, ధ్రువపత్రాల పరిశీలన, మెడికల్ ఎగ్జామ్ ఆధారంగా అభ్యర్థుల తుది ఎంపిక ఉంటుంది.

## తెలంగాణ కాంగ్రెస్‌లో భారీ చేరికలు

(మొదటి పేజీ తరువాయి..)

గూటికి చేరారు. తెలంగాణ పార్టీ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షి ఆధ్వర్యంలో వీరంతా పార్టీలో చేరారు. ఈ నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కాంగ్రెస్ ఎలాంటి బాధ్యతలు అప్పగించినా నిబద్ధతతో పనిచేస్తామని స్పష్టం చేశారు. పట్నం మహేందర్ రెడ్డి తాండూరు నియోజకవర్గంలో కీలక నేతగా ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనకు బీఆర్ఎస్ టిక్కెట్ దక్కలేదు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తనపై గెలిచిన పైలట్ రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ టిక్కెట్ ఇచ్చింది. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున విజయం సాధించిన రోహిత్ రెడ్డి..ఆ తర్వాత బీఆర్ఎస్ గూటికి చేరారు. అప్పటి నుంచి ఈ ఇద్దరు నేతల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది.2023 ఎన్నికల్లో టిక్కెట్ దక్కపోవడంతో మహేందర్ రెడ్డి అలకబూనారు. అయితే ఆయనకు ఎన్నికల కొద్దిరోజుల ముందు మంత్రి పదవి ఇచ్చి గులాబీ బాస్ కేసీఆర్ బుజ్జగించారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ మహేందర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరతారని ప్రచారం జోరుగా సాగింది. కానీ ఎప్పటికప్పుడు బీఆర్ఎస్ అధిష్టానం మహేందర్ రెడ్డి చర్చలు జరిపి ఆయనను పార్టీ నుంచి వెళ్లకుండా కాపాడుకుంది. కానీ మరో

# తెలంగాణ వ్యాప్తంగా కులగణన

(మొదటి పేజీ తరువాయి..)

ఆర్థిక స్థితిగతలపై సర్వే నిర్వహిస్తాం. ఈ సర్వే ద్వారా సంపదను అన్ని వర్గాలకు జనాభా దమాషా ప్రకారం ఎలా పంచాలన్న దానిపై ప్రణాళికలు తయారు చేస్తాం. సామాజిక ఆర్థిక రాజకీయ మార్పునకు పునాదిగా తెలంగాణ మారబోతుంది.' అని భట్టి తెలిపారు. అసెంబ్లీలో కులగణన తీర్మానాన్ని తాము స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. కానీ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానంలో స్పష్టత లేదని.. దీనిపై క్లారిటీ ఇవ్వాలని అన్నారు. 'జనం, కులం అంటూ ద్వంద్వ వైఖరి కనిపిస్తోంది. జనగణన చేసే హక్కు రాష్ట్రాలకు లేదు. కులగణన మాత్రమే చేసే హక్కు ఉంటుంది. తీర్మానానికి చట్ట బద్ధత అయినా కల్పించాలి. లేదా న్యాయపరంగా అయినా ముందుకు వెళ్లాలి. ఎలాంటి చట్ట బద్ధత లేకుండా తీర్మానం పెడితే లాభం ఉండదు. కులగణన చేపట్టిన ఆయా రాష్ట్రాలు న్యాయపరంగా ఇబ్బందులు ఎదుర్కొన్నాయి.' అని పేర్కొన్నారు.

**మద్దతు తెలిపిన బీఆర్ఎస్..**

అసెంబ్లీలో కులగణన తీర్మానానికి బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపింది. తీర్మానంపై బీఆర్ఎస్ తరఫున మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడారు. కులగణన పకడ్బందీగా నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి గంగుల సూచించారు. అదేవిధంగా కులగణనపై తీర్మానం మాత్రమే కాదు చట్టం చేస్తే బాగుంటుందని అన్నారు. భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు రాకుండా కులగణన చట్టం ఉండాలని, ఎలాంటి కోర్టు కేసులకు అవకాశం ఉండకూడదని గంగుల సూచించారు. కులగణన పూర్తికాగానే వెంటనే చట్టం చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. కులగణన తర్వాత చట్టం ఎలాంటి పథకాలు అమలు చేయనుందో ముందే చెప్పాలన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఎంబీసీలను మొదటి గుర్తించినదే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని గంగుల చెప్పారు. ఎంబీసీలకు మంత్రి పదవి ఇవ్వాలని సూచించారు. బీసీ సబ్‌ప్లాన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీహార్లో ఇప్పిటికే కులగణన చేశారని, కానీ న్యాయపరమైన చిక్కులు వచ్చాయని ఆయన గుర్తుచేశారు. అయితే రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తీరుపై ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో కులగణన తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రభుత్వ తీరుపై ఫైర్ అయ్యారు. సభా కార్యకలాపాలను కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా నిర్ణయిస్తుందని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన సభా సాక్షిగా తన అసంతృప్తిని వెల్లగక్కారు. పార్టీలను విశ్వాసంలోకి తీసుకోనప్పుడు బీఏసీ ఎందుకు అని సూటిగా ప్రశ్నించారు. బీఏసీలో చెప్పని అంశాలపై ఎందుకు చర్చ పెట్టారని నిలదీశారు. సభలో బిజినెస్ ఏముంటుందో ముందుగా తెలియడం లేదన్నారు. 13వ తేదీ వరకు మాత్రమే బీఏసీ సమావేశాల్లో చర్చించారన్నారు. ఆ తర్వాత అసెంబ్లీలో ఏం జరుగుతుందో సమాచారం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులగణనకు తాము మద్దతు ఇస్తున్నామని పేర్కొన్నారు. న్యాయపరమైన సమస్యలు ఎదురుకాకుండా చూడాలన్నారు. అలాగే సమగ్ర సర్వే వివరాలతో ఎవరికి ప్రయోజనం కలిగిందో ప్రభుత్వం వెల్లడించాలన్నారు.

# బీజేపీతోనే అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి..)

ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వైసీపీ నాయకులు వెల్లల రామ్మోహన్ తన అనుచరులతో కలిసి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే అని కిషన్ రెడ్డి విమర్శించారు. "ఈ రెండు అవినీతి, కుటుంబ పార్టీలే. ఈ రెండు పార్టీలు మజ్లిస్? పంచన చేరుతాయి. బుజ్జగింపు రాజకీయాలు చేస్తాయి. బీఆర్?ఎస్? పార్టీ, కేసీఆర్? మీద దర్యాప్తు చేయడానికి కాంగ్రెస్? ప్రభుత్వానికి ధైర్యం లేదు. ఎందుకంటే కాంగ్రెస్? పార్టీ కూడా అవినీతి పార్టీ కాబట్టి. సీబీఐతో విచారణ జరిపించాలని మేము డిమాండ్? చేస్తే.. విజిలెన్స్? పేరుతో కాలయాపన చేస్తున్నది. విజిలెన్స్? తో అయ్యేది లేదు.. పోయేది లేదు. కాంగ్రెస్? చెయ్యి బస్మాసుర హస్తం.. చెయ్యి గుర్తుకు ఓటేస్తే.. అదే చెయ్యిని ప్రజల తలపై పెట్టి మోసం చేస్తుంది. గత బీఆర్?ఎస్? ప్రభుత్వం కాంట్రాక్టర్లకు నిధులు ఇవ్వక వారు జీహెచ్?ఎంసీ ముందు ధర్నా చేసే దుర్మార్గ స్థితికి తీసుకువస్తే.. కాంగ్రెస్? ప్రభుత్వం దాన్ని మరింత దిగజార్చనుంది. హైదరాబాద్? నుంచి రాష్ట్రానికి పెద్ద మొత్తంలో ఆదాయం వస్తున్నా.. జీహెచ్?ఎంసీకి నిధులు ఇవ్వడం లేదు"అని కిషన్? రెడ్డి మండిపడ్డారు.గత తొమ్మిదన్నరేండ్లలో మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు ఇస్తున్నదని కేంద్ర మంత్రి కిషన్? రెడ్డి తెలిపారు. "రూ.400 కోట్లతో చర్లపల్లి, రూ.720 కోట్లతో సికింద్రాబాద్? స్టేషన్?, రూ. 450 కోట్లతో కాచిగూడ, రూ. 350 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్లను మోదీ ప్రభుత్వం. ఎయిర్? పోర్టు తరహాలో సికింద్రాబాద్? స్టేషన్? డెవలప్? కానుంది. తెలంగాణ అభివృద్ధి జరగాలంటే, పెట్టుబడులు, ఉద్యోగాలు రావాలంటే మోదీ నాయకత్వం.. బీజేపీ నాయకత్వం అవసరం. భద్రాద్రి అభివృద్ధికి రూ.50 కోట్లు ఇచ్చారు. వరంగల్? రామప్ప దేవాలయానికి మోదీ కృషితో యునెస్కో గుర్తింపు వచ్చింది. జోగిలాంబ దేవాలయంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. తెలంగాణలో లక్షా 20 వేల కోట్ల రూపాయల విలువైన రహదారుల నిర్మాణం జరిగింది. హైదరాబాద్? చుట్టూ రూ.26 వేల కోట్ల ట్రిపుల్? ఆర్? రోడ్డును మోదీ మంజూరు చేశారు. తెలంగాణ అభివృద్ధిలో ఇది గేమ్? చేంజర్? ?కానుంది. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్? కల్పించిన ఘనత మోదీది"అని పేర్కొన్నారు.దేశంలో ఉగ్రవాదంపై మోదీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందిన కేంద్ర మంత్రి కిషన్? రెడ్డి తెలిపారు. "నిత్యం ఉగ్రవాదుల బాంబులతో రావణకాష్ఠంలా మండే కశ్మీర్? ?లో 370 ఆర్టికల్? ఎత్తేసి.. అక్కడ శాంతి నెలకొల్పిన ఘనత నరేంద్ర మోదీ ప్రభుత్వానిది. దేశంలో శాంతి భద్రతలు మెరుగయ్యాయి. హైదరాబాద్? లో ఒకప్పుడు బాంబు పేలుళ్లు, ఉగ్రవాదుల చేతిలో పలువురి హత్యలు జరిగేవి. మోదీ వచ్చిన తర్వాత ఐఎస్?ఐ ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేశారు. పాక్? లో ఇండియన్? కరెన్సీ ముద్రించి భారత్? లో చెలామణి చేసేవారు. ఇప్పుడు అది ఆగింది. ప్రపంచం దృష్టిలో పాక్? ను దోషిగా నిలబెట్టిన ఘనత మోదీ ప్రభుత్వానిది. రొట్టె ముక్క కోసం ఇప్పుడు పాకిస్తాన్? ?లో ప్రజలు కొట్టుకుంటున్నారు. ఒకప్పుడు ఉగ్రవాదులు దేశంలో దాడులు చేస్తే.. ప్రభుత్వాలు మౌనంగా ఉండేవి. కానీ మోదీ అలా కాదు.. దేశంలో దాడులు జరిపిన టెర్రరిస్టులను గుర్తించి సర్జికల్? స్ట్రైక్? లు, ఎయిర్? స్ట్రైక్? లు చేసి వారిని మట్టుబెట్టారు. కాంగ్రెస్? హయాంలో ఎంపీలు, మంత్రులు అవినీతి ఆరోపణలతో, కుంభకోణాలతో జైలుకు వెళ్లారు. తొమ్మిన్నర ఏండ్ల మోదీ పాలనలో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు. వచ్చే 25 ఏండ్లలో ప్రపంచ దేశాలకు విశ్వగురువుగా భారత్? ను నిలబెట్టాలని ప్రధాని పిలుపునిచ్చారు. అందులో భాగస్వామ్యం అయ్యేందుకు మనం సిద్ధమవ్వాలి"అని కిషన్? రెడ్డి పిలుపునిచ్చారు.

# నేడు ప్రాజెక్టులపై శ్వేతపత్రం

గడ్డం ప్రసాద్‌కుమార్ తేనీటి విరామం ప్రకటించారు. తిరిగి సభ సాయంత్రం 6 గంటలకు సమావేశమైంది. తొలుత ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య లేచి.. శ్వేతపత్రంపై సుదీర్ఘంగా చర్చించాల్సిన అవసరం ఉందని, అందుకోసం సభను శనివారానికి వాయిదా వేయాలని స్పీకర్‌ను కోరారు. దీనితో వాయిదా వద్దని, వెంటనే చర్చ చేపట్టాలని బీఆర్ఎస్ సభ్యులు లేచి ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడటానికి స్పీకర్ అవకాశం ఇచ్చారు. వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ నల్లగొండకు హెలికాప్టర్‌లో వెళతారు. ఐదు నిమిషాల్లో రాగల సభకు రాకపోవడం ఏమిటంటూ ఘాటు విమర్శలు చేశారు. దీనితో బీఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి తదితరులు నిరసన వ్యక్తం చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు.

వాయిదాపై చర్చ తర్వాత

బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. "శ్వేతపత్రంపై చర్చించడానికి గంటల తరబడి వేచి ఉన్నాం. రాత్రి 11 గంటల వరకు కూర్చోవడానికి సిద్ధం. శనివారం పార్టీ సమావేశాలకు వెళ్లాల్సి ఉంది. మీరు ఎజెండాలో పెట్టి ఎందుకు చర్చ చేపట్టడం లేదు. వెంటనే చర్చ మొదలుపెట్టండి.." అని కోరారు. దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు కల్పించుకుంటూ.. అందరి అభిప్రాయాలు తీసుకున్నాక స్పీకర్ నిర్ణయిస్తారని చెప్పారు.

సభ వాయిదాకు అభ్యంతరం లేదని ఎంఐఎం, సీపీఐ సభ్యులు తెలిపారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. "ప్రాజెక్టులపై స్వల్పకాలిక చర్చ శుక్రవారం ఉంటుందని, సమావేశాలు అదేరోజు ముగుస్తాయని బీఏసీలో నిర్ణయించారు. మధ్యాహ్నం కలసినప్పుడు మంత్రి శ్రీధర్‌బాబు కూడా స్వల్పకాలిక చర్చ ఉంటుందన్నారు. కానీ ఇలా సభా సంప్రదాయాలకు విరుద్ధంగా చర్చ లేకుండా వాయిదా వేస్తామనడం సరికాదు. ఎంతరాత్రయినా చర్చకు మేం సిద్ధం. ప్రతిపక్షాన్ని బుల్డోజ్ చేస్తాం. ఇష్టానుసారం నిర్వహిస్తామనడం సరికాదు" అని వ్యాఖ్యానించారు.

దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందిస్తూ.. బీఏసీలో నిర్ణయించని ఇతర అంశాలను స్పీకర్ అనుమతితో చర్చిద్దామనుకున్నామని చెప్పారు. ఇది ముఖ్యమైన అంశమని, అన్ని పార్టీల ఎమ్మెల్యేలు చర్చలో పాల్గొనేందుకు వీలుగా శనివారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి వరకు నిర్వహిద్దామని, ప్రతిపక్షం సహకరించాలని కోరారు. కాగా.. కేసీఆర్‌ను ఉద్దేశించి మంత్రి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్టు స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. సభను శనివారం ఉదయం 10 గంటలకు వాయిదా వేశారు.

మీరంటే.. మీరు.. క్షమాపణల కోసం డిమాండ్

సభలో గందరగోళం నెలకొన్న తరుణంలో శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు కల్పించుని.. శ్వేతపత్రంపై స్వల్పకాలిక చర్చకు సంబంధించి అన్నిపక్షాల సలహాలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరారు. స్పీకర్ తొలుత బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావుకు అవకాశం ఇచ్చారు. "ప్రతిపక్ష నేత గురించి మంత్రి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి. లేదా స్పీకర్ రికార్డుల నుంచి తొలగించాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. దీనిపై మంత్రి వెంకట్‌రెడ్డి స్పందిస్తూ.. "నల్లగొండ సభలో ప్రతిపక్ష నేత సీఎంను, నన్ను దున్నపోతులంటూ వ్యాఖ్యానించారు. ఆయన సభకు వచ్చి క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు. హరీశ్‌రావు ప్రతిస్పందిస్తూ.. "గతంలో పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి నాటి సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి కాల్చేయాలి, ఉరితీయాలి అని మాట్లాడలేదా? బాధ్యతయుత పదవిలో ఉన్నందున సభలో అలా మాట్లాడవద్దు" అని కౌంటర్ ఇచ్చారు.

# పాలితులు పాలకులవ్వాలి

(మొదటి పేజీ తరువాయి..)

పాలితులుగా ఉన్నవారిని రాబోయే రోజుల్లో పాలకులుగా తయారుచేయడమే తమ లక్ష్యమన్నారు. సమగ్ర కులగణనపై శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానంపై జరిగిన చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. బలహీనవర్గాలను సామాజిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో నిలబెట్టాలన్నదే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. 2014లో గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించినప్పటికీ.. ఇంతవరకు ఆ వివరాలను సభలో పెట్టలేదని, ప్రజాప్రతినిధులతోపాటు రాష్ట్ర ప్రజలెవరికీ అందుబాటులోకి తేలేదని సీఎం గుర్తుచేశారు. సమగ్ర కుటుంబ సర్వేను ఒక రహస్య నివేదికలా వినియోగించుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని కోట్లాది మంది ప్రజల వివరాలను ఒకే కుటుంబం దగ్గర పెట్టుకున్నదని.. అవసరమైనప్పుడు రాజకీయం చేయాలనుకున్నపుడు మాత్రమే ఆ సర్వే వివరాలను వినియోగించుకున్నారని రేవంత్ ధ్వజమెత్తారు. "జనాభాలో అర శాతం ఉన్నోళ్లకు తప్పనిసరిగా కడుపులో బాధ ఉంటుంది. 'అరశాతం ఉన్నోళ్లం ఇంతకాలం రాష్ట్రాన్ని గుప్పిట్లో పెట్టుకున్నాం. ఇప్పుడు లెక్కలన్నీ బయటికి వస్తే... 50 శాతం ఉన్నోళ్లకు ఎక్కడ రాజ్యాధికారంలో భాగం ఇవ్వాల్సి వస్తుందో' అనే ఆలోచనతో కొంత మందికి బాధ ఉండొచ్చు!" అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు వచ్చి సలహాలు సూచనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆయన ఎవరిని సీఎం చేయాలనుకున్నాడో ఆ వ్యక్తి అయినాగానీ.. సలహాలు, సూచలను ఇస్తే బాగుంటుందని వ్యాఖ్యానించారు. కడియం శ్రీహరి చిత్తశుద్ధి పట్ల తమకెలాంటి అనుమానమూ లేదని... కాకపోతే సహవాస దోషంతోనే ఆయన ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కొంతమంది పక్కన కూర్చొని నకల్ చిట్టీలు అందిస్తూ వారిని కూడా తప్పుదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ను ఉద్దేశించి అన్నారు. ఈసందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ.. "అయితే నా సీటు మార్చండి!" అన్నారు. దానికి సీఎం రేవంత్.. "మార్చాల్సిందే. సీటు మార్చితే సరిపోదు! ఏకంగా బయటికి పంపించాల్సిందే! గాలి సోకినా ప్రమాదం ఉంటుంది!" అన్నారు. పార్లమెంటులో జరిగిన చర్చలు, వచ్చిన ప్రశ్నలు, సమాధానాలు, సుప్రీంకోర్టులో వచ్చిన తీర్పులు, ఇతర రాష్ట్రాల్లో ఉన్నత న్యాయస్థానాల్లో వచ్చిన తీర్పులు, గతంలో మైనారిటీ రిజర్వేషన్ సందర్భంగా సచార్ కమిటీ ఇచ్చిన నివేదికలు.. అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టాలనే ప్రయత్నం చేస్తున్నట్టు సీఎం స్పష్టం చేశారు. రాజ్యాంగం రాసుకున్నప్పుడే కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగ పరమైన రక్షణ కల్పించి రిజర్వేషన్లు అమలులోకి తెచ్చినందుకే ఈరోజు రాష్ట్రం నుంచి 19 మంది ఎస్సీలు, 12 మంది ఎస్టీలు సభ్యులై చట్టసభకు వచ్చారని అన్నారు. ముగ్గురు ఎస్సీలు, ఇద్దరు ఎస్టీలు ఎంపీలై పార్లమెంటుకు వెళ్లారని అన్నారు. రాజేందర్ సచార్ కమిటీ ద్వారా మైనారిటీ వర్గాలకు మద్దతు ఇవ్వటంతోపాటు కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు 4 శాతం రిజర్వేషన్ ఇచ్చి విద్య, ఉద్యోగరంగాల్లో అమలుచేసిందని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమగ్ర కులగణన చేపట్టి సమాచారం సేకరించిన తర్వాత రాజకీయరంగంలో ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు, జనాభా ప్రాతిపదికన అభివృద్ధి నిధులు కేటాయిస్తామని తెలిపారు. సభలో ఉన్న రాజకీయ పార్టీలతోపాటు సభలో లేని పార్టీలు కూడా సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరించి కులగణన ప్రక్రియ చేపడతామని రేవంత్ అన్నారు. అంతేతప్ప అనుమానాలు లేవనెత్తుతూ, సభను తప్పుదోవపట్టిస్తూ, ప్రజలను అయోమయానికి గురిచేసేలా చేయొద్దని ప్రతిపక్షానికి హితవు చెప్పారు. మన రాష్ట్రంలో అన్నివర్గాల సమాచారం సేకరిస్తూనే వెనకబడిన తరగతులకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని, రాజకీయం, విద్య, ఉద్యోగరంగాల్లో ప్రభుత్వం అండగా నిలబడాలని పార్లమెంటు సభ్యులు రాహుల్‌గాంధీ ఇచ్చిన మాటమేరకు ఈ ప్రక్రియ చేపడుతున్నామని అన్నారు. ఇందుకోసం సమగ్ర ప్రణాళికలు, శాస్త్రీయ విధానాలు రూపొందిస్తామని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. వెనకబడిన తరగతుల, షెడ్యూలు కులాల, షెడ్యూల్డు తెగలతోపాటు మిగిలిన బలహీనవర్గాలకు చెందిన వారికి సామాజిక, ఆర్థిక విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఈనెల నాలుగో తేదీన చేసిన సిఫారసు మేరకు సమగ్ర కుల గణన చేపడుతున్నట్లు సీఎం వివరించారు. ఒకవేళ ఎన్నికల హామీలు, మానిఫెస్టోపై చర్చ చేయాలని ప్రధాన ప్రతిపక్షం భావిస్తే.. వచ్చే సమావేశాల్లో గానీ, ప్రత్యేక సమావేశాల్లోగానీ 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు- అమలుచేసిన అంశాలతో పాటు, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, ఈ 70 రోజుల్లో అమలు చేసిన పథకాలు, రాబోయే రోజుల్లో అమలుచేసే అంశాలపై ముందుకొస్తే మేనిఫెస్టో చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదన్నారు.

# ప్రభుత్వం మారినా మారని ప్రశ్నాపత్రాలు!

■ చోద్యం చూస్తున్న ఇంటర్ బోర్డు అధికారులు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి16:**

రాష్ట్రంలో విద్యాశాఖ అధికారుల తీరు మారడం లేదు. ఇంటర్ బోర్డులో పరీక్షల నిర్వహణంలో ఏటా తప్పులు పరిపాటిగా మారింది. ఈ ఏడాది వార్షిక పరీక్షలకు ముందే ప్రాక్టికల్ ఎగ్జామ్స్‌లోనే అధికారుల అలసత్వం బయటపడింది. ఇంటర్ విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రాక్టికల్ పరీక్షల్లో శుక్రవారం ఇంగ్లీష్ ఎగ్జామ్ పెట్టారు. దీంట్లో విద్యార్థులు చదివి వినిపించాల్సిన పారాగ్రాఫ్ లో ప్రభుత్వం మారిందన్న విషయం కూడా మర్చిపోయి పాత డేటాతోనే ఎగ్జామ్ పెట్టారు. దాంట్లో ఆర్థిక మంత్రిగా హరీశ్ రావు ఉన్నట్లుగానే యథావిధిగా క్వశ్చన్ ను అడిగారు. ప్రభుత్వం మారిన కనీసం ప్రస్తుతం ఇలాంటి కరెంట్ అఫైర్స్ ఛేంజ్ అయ్యే ప్రశ్నను తొలగించాలన్న ఆలోచన ఇంటర్ బోర్డు అధికారులకు లేదని పలువురు విమర్శిస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రశ్నకు సంబంధించి 20 పారాగ్రాఫ్ లలో ఏదో ఒకటి ఇచ్చి దాన్ని చదవాలని విద్యార్థులకు పరీక్షలో ఇస్తారు. ఇందులో క్వశ్చన్ బ్యాంక్ లో ఉన్న ప్రశ్నను యథాతథంగా ఇవ్వడంతో పలు చోట్ల ఈ పారాగ్రాఫ్ చదవాల్సి వచ్చింది. దీంతో విద్యార్థులు ఆర్థికమంత్రి హరీశ్ రావు అంటూ ప్రాక్టికల్ ఎగ్జామ్ ముగించారు. దీనిపై ఇంటర్ లెక్చరర్స్ జేఏసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యార్థులను తప్పుదోవ పట్టించేలా ఇలాంటి ప్రశ్నలను కొనసాగించడం పూర్తిగా నిర్లక్ష్యమేనంటూ మండిపడ్డారు. కారకులైన అధికారులపై చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేసాశారు. రానున్న రోజుల్లో జరిగే ఇంటర్ బోర్డు వార్షిక పరీక్షలను పారదర్శకంగా ఎలాంటి అవకతవకలు లేకుండా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# హైదరాబాద్ క్రికెట్ బోర్డును మరో వివాదం

■ మహిళా క్రికెటర్లను వేదిస్తున్నదంటూ హెడ్‌కోచ్‌పై హెచ్‌సీఏ వేటు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి16:**

హైదరాబాద్ క్రికెట్ బోర్డును మరో వివాదం చుట్టుకుంది. మహిళల జట్టు ప్రధాన కోచ్ విద్యుత్ జైసింహాపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. టీమ్ బస్సులో వెళుతున్న సమయంలో మందు కొడుతూ అసభ్యంగా ప్రవర్తించారని మహిళా క్రికెట్లు ఆరోపించడం తీవ్ర కలకలం రేపుతోంది. ఇప్పటికే బాధిత క్రికెటర్లు జైసింహాపై హెచ్ సీఏ కు కంప్లైంట్ చేశారు. ప్రధాన కోచ్ జైసింహాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఆయనకు మద్దతుగా నిలిచిన సెలక్షన్ కమిటీ మెంజర్ పూర్ణమారావుపై కూడా యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నారు. తాము ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు.ఇటీవల మ్యాచ్ ఆడేందుకు మహిళల టీమ్ విజయవాడకు వెళ్లింది. తిరుగు ప్రయాణంలో విమానంలో రావాల్సి ఉంది. కానీ హెడ్ కోచ్ జైసింహ కావాలనే ఆలస్యం చేశారనేది మహిళా క్రికెటర్ల ఆరోపణ. విమానం మిస్ కావడంతో బస్సులోనే హైదరాబాద్ కు ప్రయాణమయ్యారు. ఈ సమయంలో జైసింహ.. మందు తాగుతూ తమపై అసభ్య పదజాలం ప్రయోగించారని మహిళా క్రికెటర్లు ఆరోపించారు. మహిళా క్రికెట్ జట్టుకు విద్యుత్ జైసింహ హెడ్ కోచ్‌గా ఉన్నారు. నిత్యం మద్యం మత్తులో ఉంటారని క్రికెటర్ల ఆరోపణ. అసభ్యంగానూ ప్రవర్తిస్తున్నారని అంటున్నారు. తమ పిల్లల భద్రతపై మహిళా క్రికెటర్ల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.

నేటి ఫోకస్ న్యూస్
శనివారం 17, ఫిబ్రవరి 2024




# 1న వస్తోన్న ఆపరేషన్ వాలంటైన్..

## విడుదలకు పలు చిన్నచిత్రాల క్యూ..

**మార్చి 1న థియేటర్లలోకి** రావడానికి తెలుగు సినిమాలు చాలా క్యూ కడుతున్నాయి. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, మానుషీ చిల్లర్ జంటగా నటించిన 'ఆపరేషన్ వేలంటైన్' విడుదల కానుంది. వెన్నెల కిశోర్ హీరోగా తెరకెక్కిన కామెడీ స్పై థ్రిల్లర్ 'చారి 111' కూడా ఆ రోజే రానుంది. వీటితో పాటు అనసూయ ఓ పాత్రలో నటించిన 'రజాకార్', శివ కందుకూరి 'భూతద్దం భాస్కర్ నారాయణ' సినిమాలు ఉన్నాయి. ఇప్పుడీ లిస్టులో మరో చిన్న సినిమా చేరింది. 'రాధా మాధవం' సైతం ఆ రోజు విడుదల కానుంది. వినాయక్ దేశాయ్ హీరోగా రూపొందిన పల్లెటూరి ప్రేమకథా చిత్రం 'రాధా మాధవం'. అపర్ణ దేవి హీరోయిన్. దాసరి ఇస్సాకు దర్శకత్వం వహిస్తున్నారు. గోనల్ వెంకటేష్ నిర్మాత. ఈ చిత్రానికి కథ, మాటలతో పాటు పాటలను కూడా వసంత్ వెంకట్ బాలా అందించారు. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి అయ్యాయి. మార్చి 1న చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు దర్శక నిర్మాతలు చెప్పారు. రాధా మాధవం' ప్రచార చిత్రాలు, పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించిందని చిత్ర బృందం సంతోషం వ్యక్తం చేసింది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి యు/ఎ సర్టిఫికెట్ ఇచ్చింది. చక్కని సందేశాత్మక చిత్రం తీశారని సెన్సార్ సభ్యులు ఇచ్చిన ప్రశంసలు తమకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చాయని వారు పేర్కొన్నారు. 'రాధా మాధవం' సినిమా ఫస్ట్ లుక్‌ను కొన్ని రోజుల క్రితం రాజ్ కందకూరి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 'హీరోగా వినాయక్ దేశాయ్ రెండో చిత్రమిది. ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తుంటే... మంచి పల్లెటూరి ప్రేమకథ చూడబోతున్నామని ఫీలింగ్ కలిగించింది. మన ప్రేక్షకులు చిన్నా పెద్దా అని తేడాలు చూడరు. కంటెంట్ బాగుంటే చిన్న చిత్రాలను కూడా ఆదరిస్తారు. ఈ సినిమాను కూడా ఆదరిస్తారని ఆశిస్తున్నా' అని చెప్పారు. తమను ఎంకరేజ్ చేస్తున్న రాజ్ కందుకూరికి హీరో వినాయక్ దేశాయ్ కృతజ్ఞతలు చెప్పారు. వినాయక్ దేశాయ్, అపర్ణా దేవి జంటగా నటించిన ఈ సినిమాలో మేక రామకృష్ణ, జయ ప్రకాష్, ప్రియ, నవీన్, రవి శివతేజ, సుమన్, రాచర్ల లాస్య, ధనుష్ ఆచార్య, రాచర్ల మహేష్, శ్రీకాంత్ పర్కాల, సతీష్ కొల్లిపల్లి, శ్రీను, అడెపు మణిదీప్, చిరంజీవి, కామనగరి జ్యోతి, సురభి శ్యామల ప్రధాన తారాగణం. **ఈ చిత్రానికి నిర్మాత:** గోనాల్ వెంకటేష్, **దర్శకత్వం:** దాసరి ఇస్సాకు, కథ – మాటలు – పాటలు: వసంత్ వెంకట్ బాలా, **సంగీతం :** చైతు కొల్లి, **ఛాయాగ్రహణం:** తాజ్ జీడీకే, కూర్పు: కె. రమేష్, పోరాటాలు: రాబిన్ సుబ్బు.







# చెన్నైలోనూ మాయం అవుతున్న థియేటర్లు

**హైదరాబాద్ నగరంలో** ఇప్పటికే అనేక థియేటర్లను కూల్చేశారు. కమర్షియల్ కాంప్లెక్సులు వస్తున్నాయి. తాజాగా చెన్నై నగరంలోని ప్రముఖ సినిమా థియేటర్ కాంప్లెక్సులలో ఉదయం కాంప్లెక్సొకటి. ఈ థియేటర్ త్వరలోనే కాలగర్భంలో కలిసిపోనుంది. స్థానిక అశోక్ నగర్‌లో అశోక్ పిల్లర్, అశోక్ నగర్ మెట్రో స్టేషన్‌కు ఎదురుగా ఉన్న ఈ థియేటర్ కాంప్లెక్స్‌లో నాలుగు స్క్రీన్‌లు ఉన్నాయి. ఉదయం, సూర్యన్, చంద్రన్‌లను మొదట నిర్మించగా, ఆధునికీకరణ పేరుతో ఉదయం థియేటర్‌లోని బాల్కనీ భాగాన్ని మినీ ఉదయంగా మార్చారు. స్థానిక అన్నాశాలైలో దేవి కాంప్లెక్స్, ఎగ్మోర్‌లోని ఆల్బర్ట్ థియేటర్ కాంప్లెక్స్‌లకు ధీటుగా అశోక్ నగర్‌లో 1983లో ప్రారంభించిన ఉదయం కాంప్లెక్స్‌లో 41 యేళ్ళుగా ఎన్నో చిత్రాలను ప్రదర్శించి ప్రేక్షకులకు వినోదాన్ని అందించారు. అశోక్ నగర్ వాసులతో పాటు వడపళని, సైదాపేట, జాఫర్‌ఖాన్ పేట, కేకే నగర్, ఈక్కాడుతాంగల్, మాంబాళం, గిండి ప్రాంతాల్లోని ప్రేక్షకులకు ఈ కాంప్లెక్స్ ఎంతో అనువుగా ఉండేది.

# మహేశ్, రాజమౌళి సినిమాలకు టైటిల్

**సూపర్ స్టార్ మహేష్** బాబు తన తదుపరి సినిమా అగ్ర దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళితో చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకి ఇప్పటికే స్క్రిప్ట్ పని పూర్తయిందని రాజమౌళి తండ్రి, ఈ సినిమాకి కథా రచయిత అయిన విజయేంద్ర ప్రసాద్ పలు మీడియా ఇంటర్వ్యూలో చెప్పిన సంగతి కూడా తెలిసిందే. ఈ సిని మా కథా నేపథ్యం ఒక అడ్వెంచర్‌లా ఉంటుంది అని ఇంతకు ముందు రాజమౌళి చెప్పారు. మహేష్ బాబుతో చేస్తున్న సినిమా ఒక యాక్షన్ సినిమాగా ఉంటుందని, అది జేమ్స్ బాండ్ తరహాలో లేదా ఇండియానా జోన్స్ తరహాలో ఉంటుందని, అయితే అది భారతీయ సంస్కృతి ఆధారంగా నిర్మితమై ఉంటుందని రాజమౌళి ఇంతకు ముందు ఒక మీడియా సంస్థలతో మాట్లాడుతూ చెప్పారు. ఈ సినిమా కోసమే ఈమధ్యనే మహేష్ బాబు జర్మనీ వెళ్లి కొన్ని రోజులు శారీరక శిక్షణ పొందిన సంగతి కూడా తెలిసిన విషయమే. అయితే ఇప్పుడు సామాజిక మాధ్య మాల్లో ఈ సినిమా టైటిల్స్ గురించి వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాకి రెండు పేర్లను అనుకుంటున్నట్టుగా అందులో ఒకటి 'మహారాజా' ఇంకోటి 'చక్రవర్తి' అని ఇలా వైరల్ అవుతున్నాయి. అన్ని భాషలకి ఇవే టైటిల్స్ ఖరారు చేసినట్టుగా వార్తలు వస్తున్నాయి. కానీ అధికారి కంగా ఈ మహేష్ బాబు, రాజమౌళి సినిమా గురించి ఎటువంటి సమాచారం లేదు కానీ, రోజూ ఈ సినిమా గురించి కొన్ని వార్తలు మాత్రం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.



# డబుల్ ఇస్మార్ట్ విడుదల వాయిదా

**టాలీవుడ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్,** రామ్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం 'డబుల్ ఇస్మార్ట్' బ్లాక్ బస్టర్ మూవీ ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ప్రముఖ బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ఈ సినిమాలో విలన్ పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వరుస అప్‌డేట్‌లను ఇవ్వగా ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. అయితే తాజాగా ఈ సినిమా విడుదల తేదీపై ఒక ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాను మొదట మార్చి 8న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విడుదల తేదీ వాయిదా పడినట్లు తెలుస్తుంది. షూటింగ్ ఆలస్యం అవ్వడం అనుకున్న టైమ్‌కి పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెండింగ్ ఉండడంతో ఈ సినిమాను జూన్ 14న విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక ఈ సినిమాకు మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నాడు.

